


PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
8-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 186

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# హింసను కోరిన ప్రేమపెళ్లి

- మహిళల రక్షణ సమాజం బాధ్యత
- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు

2లో

# మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం



- 16 విమానాలు ధ్వంసం: ఇజ్రాయెల్
- దుబాయ్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ దాడులు
- ఇరాక్‌లో సైనిక విమానాశ్రయంపై కూడా
- మీపై దాడులు చేసినందుకు క్షమించండి
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుని విజ్ఞప్తి
- ఇది ఇరాన్ ఓటమి ప్రకటనే: ట్రంప్
- అమెరికా సేనలను కవ్వించిన ఐఆర్‌జీసీ
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ కల్లోలం నానాటికీ పెరుగుతూనే ఉంది. శనివారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కనీవినీ ఎరగని స్థాయిలో దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై భారీగా క్షిపణులు, బాంబులతో విరుచుకుపడ్డాయి. దాంతో విమానాశ్రయం, పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ విభాగానికి చెందిన 16 విమానాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. హెజ్బొల్లా తదితర గ్రూపుల నుంచి ఆయుధాలు, నిధుల సేకరణకు ఆ విమానాలను ఇరాన్ వినియోగిస్తోందని

2లో



## విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

- అలా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వండి
- కోర్టును కోరిన విజయ్ భార్య సంగీత
- తన వ్యక్తిగత జీవిత చికాకులపై స్పందించిన విజయం
- కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాని సూచన

చెన్నై,మార్చి7: తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ పిటిషన్ వేసిన ఆయన భార్య సంగీత తాజాగా

2లో

# వంటింటిపై పిడుగు



**భారత్ పై పడిన ఇరాన్ యుద్ధ ప్రభావం... ఎల్పీజీ గ్యాస్ ధర భారీగా పెంపు**

- రూ.60 పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధర
- హైదరాబాద్‌లో రూ.965కు చేరిన బండ
- వాణిజ్య సిలిండర్‌కు రూ.115 పెరుగుదల
- రాష్ట్ర ప్రభుత్వంపైనా అదనపు భారం

ఊహించిందే జరిగింది. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల ప్రభావం భారతీయుల వంటింటిపై పడింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.115 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.

**హైదరాబాద్ ,ప్రభాత సూర్య:** దీంతో హైదరాబాద్‌లో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.965కు పెరిగింది. దేశ రాజదాని ఢిల్లీలో రూ.913, ముంబైలో 912.50, కోల్‌కతాలో రూ.930, చెన్నైలో రూ.928.50కు చేరాయి. పెరిగిన ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. ఇక 10 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్‌లో ఏకంగా రూ.2105.50కు పెరిగింది. నిజానికి ఎల్పీజీ గ్యాస్ ధర గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా పెరగలేదు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిని ఇరాన మూసివేయడంతో చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి.. దాని ప్రభావం గ్యాస్ ధరలపై పడింది. అయితే గ్యాస్ ధరల తాజా పెరుగుదల పెద్దగా ప్రభావం చూపించేది కాదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. నలుగురు సభ్యులున్న కుటుంబం ఏడాదికి 4–5 సిలిండర్లు వినియోగిస్తుందనుకుంటే.. రోజుకు 80 పైసలు మాత్రమే పెరిగినట్లవుతుందని, కుటుంబంలోని ఒక్కో వ్యక్తిపై

2లో

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

కరీంనగర్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని..

2లో

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు



- నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ
- విధివిధానాలు తయారుచేయాలి
- ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి
- రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులు
- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

2లో

## నేడు టి20 వరల్డ్ కప్ ఫైనల్



- న్యూజిలాండ్‌తో భారత్ ఢీ
- జోరు మీదున్న టీమిండియా
- ఆత్మవిశ్వాసంతో కివీస్

భారత జట్టు 2024 టి20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత ఇప్పటి వరకు 49 మ్యాచ్‌లు ఆడితే 40 గెలిచింది. 2023 ఆగస్టు నుంచి మన టీమ్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. జట్టులో పలు మార్పులు చేసుకున్నా, ఆఖరి క్షణాల్లో ఆటగాళ్లను చేర్చినా ఫలితాల్లో మాత్రం తేడా రాలేదు. ఎలాంటి నిర్ణయం, వ్యూహమైనా అద్భుతంగా పని చేశాయి. ఇలాంటి విజయాల తర్వాత, ఇంత బలమైన జట్టుకు ఇప్పుడు వరల్డ్ కప్ గెలిచేందుకు అన్ని రకాలుగా అర్హత ఉంది. కానీ అనిశ్చితికి మారుపేరైన టి20 క్రికెట్‌లో కొన్ని అనూహ్య



# వంటింటిపై పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు 20 పైసలు మాత్రమే అదనపు భారం పడుతుందని విశ్లేషిస్తున్నాయి. పైగా, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే.. మన దేశంలో గ్యాస్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయని చెబుతున్నాయి.

**పెట్రోలు, డీజిల్ ధరలు పెరగవు..!**

ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయన్న ఆందోళన దేశ ప్రజల్లో నెలకొంది. అయితే ఈ ధరలు పెరగబోవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశంలో ఇంధన నిల్వలు మెరుగుపడుతున్నాయని, హోర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా క్రూడాయిల్ దిగుమతిని 10 శాతం పెంచుకున్నామని, ఇంతకుముందు 60 శాతంగా ఉన్న దిగుమతులు ప్రస్తుతం 70 శాతానికి పెరిగాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ చర్య దేశంలో ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసి.. ధరలు పెరగకుండా నిరోధిస్తుందని తెలిపాయి. కాగా, ప్రపంచ ఇంధన మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు దేశంలో ఇంధన నిల్వల కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెట్రోలియం, సహజ వాయువు శాఖల మంత్రి హర్దీప్‌సింగ్ పురి శుక్రవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇండియన ఆయిల్ కార్పొరేషన కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది.

**రూ.500కే సిలిండర్‌తో రాష్ట్ర ప్రభుత్వంపైనా భారం**

చమురు సంస్థలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను పెంచడంతో వినియోగదారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వంపైనా అదనపు భారం పడనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'రూ.500కే గ్యాస్ సిలిండర్' పథకాన్ని అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ సర్కారు 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా దీనిని అమలు చేస్తోంది. 2024 ఫిబ్రవరి 27న ఈ పథకాన్ని ప్రారంభించింది. అప్పట్లో గ్యాస్ సిలిండర్ ధర రూ.825 ఉండేది. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకమైన 'ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన' కింద రూ.47.50 సబ్సిడీ సొమ్ము వినియోగదారుల ఖాతాల్లో చేరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ.327.50ను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేది. ఇలా రూ.375 సబ్సిడీ రూపంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేవి. 'మహాలక్ష్మి' పథకం కింద రాష్ట్రంలో 39 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో ప్రతినెలా కనీసం 25 లక్షల మంది అయినా సిలిండర్లను బుక్ చేస్తుంటారు. ఈ లెక్కన ప్రతినెలా రూ.100 కోట్ల వరకు సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాల్సి ఉంటుంది. తాజాగా సిలిండర్‌పై రూ.60 పెరగడం, సర్కారు మాత్రం రూ.500కే సిలిండర్ ను ఇవ్వాల్సి ఉండడంతో.. పెరిగిన మొత్తాన్ని ప్రభుత్వమే భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మొత్తం అదనంగా నెలకు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా సర్కారుపై నెలవారీ భారం రూ.115-120 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం లబ్ధిదారులకు సబ్సిడీని గత ఐదు నెలలుగా వారి ఖాతాల్లో జమ చేయడంలేదు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయకపోవడంతో ఈ సబ్సిడీని ఉంచుతారా? ఎత్తేస్తారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను



మరో పిటిషన్ వేశారు. నివాస హక్కులు కోరుతూ ఈ పిటిషన్ వేశారు. వివాహం తర్వాత తాము కలిసి నీలాంగరైలో నివసించిన వైవాహిక గృహంలో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చెంగల్పట్టులోని జిల్లా కోర్టును ఆమె ఆశ్రయించారు. దీనిపై తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విజయ్ నుంచి విడాకులు కోరడంతో ఇంట్లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వడంలేదని కోర్టుకు సంగీత తెలిపారు. తాను లండన్‌కు చెందిన వ్యక్తిని కావడంతో మరెక్కడా ఉండేందుకు అనుమతి లేదన్నారు. తనకు విజయ్ ఇంట్లో ఉండే హక్కు ఉందని కోర్టుకు వివరించారు. విడాకుల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ నీలాంగరై ఇంట్లో ఉండేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సంగీత ఇటీవల 28 ఏళ్ల తమ వైవాహిక జీవితానికి ఉద్వాసన పలుకుతూ వివిధ కారణాల రీత్యా విడాకులు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. విజయ్‌కు వివాహేతర సంబంధం ఉందని, అది తనకు తన పిల్లలకు అవమానంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 20న ఈ కేసు విచారణకు రానుంది. యూకేకు చెందిన సంగీత లండన్‌లో చదువుకున్నారు. 1999 ఆగస్టు 25న విజయ్‌ను వివాహమాడారు. వీరికి సంజయ్ అనే కుమారుడు, దివ్య అనే కుమార్తె ఉన్నారు. తనపై ముసురుకున్న వివాదాలపై సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఆ సమస్యల కారణంగా అభిమానులు, ప్రజలు ఇబ్బంది పడుతుంటే బాధగా ఉందని వ్యాఖ్యానించారు. టీవీకే ఆధ్వర్యంలో చెన్నై సమీపంలోని చెంగల్పట్టు వద్ద నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో విజయ్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత వివాదాల గురించి తాను చూసుకుంటానని, పార్టీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రత్యేక వరాలు ప్రకటిస్తూ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇటీవల నాకు ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందుల గురించి మీరు ఆలోచించాల్సిన పనిలేదు. వాటిపై మీరు పోరాటం చేసి వాళ్లను బాధించాల్సిన అవసరం అంతకన్నా లేదు.

# హింసను కోరిన ప్రేమపెళ్లి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు.



మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం

ఆరోపించింది. విమానాశ్రయ సమీపంలోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఎయిర్ డిఫెన్స్ కమాండ్ సెంటర్ కూడా దాడుల్లో ధ్వంసమైంది. ఇస్ఫహాన్‌లోని అణు కేంద్రంపైనా బాంబుల వర్షం కురిసింది. ఒక్క రోజులోనే ఇరాన్‌వ్యాప్తంగా 400కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. వారం రోజుల్లో ఇరాన్‌లో 3,000కు పైగా లక్ష్యాలను ధ్వంసం చేశామని అమెరికా వెల్లడించింది. వాటిలో కీలకమైన కమాండ్ సెంటర్లు, సైనిక ప్రధాన కార్యాలయాలు, క్షిపణి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల వంటివి ఉన్నట్టు పేర్కొంది. ఇరాన్‌లో మృతుల సంఖ్య 1,332కు పెరిగినట్టు ఐరాసలో ఆ దేశంలో రాయబారి ఆమిర్ సయీద్ ఇరవనీ తెలిపారు. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై తీవ్రస్థాయిలో ప్రతి దాడులకు దిగింది. దుబాయ్ విమానాశ్రయంపై మరోసారి డ్రోన్ దాడి చేసింది. దాంతో రన్‌వేకు అతి సమీపంలో పలుచోట్ల పొగ భారీగా పైకెగసిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. బాంబు సైరన్లు మోగడంతో ప్రయాణికులు విమానాశ్రయంలోని ట్రెయిన్ టన్నెళ్లలోకి పరుగులు తీశారు. విమానాశ్రయం నుంచి విమాన సర?వసులు కొద్ది గంటల పాటు నిలిచిపోయాయి. దుబాయ్‌వ్యాప్తంగా పలుచోట్ల భారీ పేలుళ్లు విని?పంచాయి. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోనూ ఓ సైనిక విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరిగింది. అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. తూర్పు ప్రాంత నగరమైన నబిషిట్, పరిసరాల్లో కనీసం 47 మంది వాటికి బలయ్యారని లెబనాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. 40 మందికి పైగా గాయపడ్డట్టు తెలిపింది. తమ దేశంలో ఇప్పటిదాకా మృతుల సంఖ్య 300 దాటినట్టు వెల్లడించింది. హెజ్బొల్లా దాడుల్లో తమ సైనికులు ఐదుగురు గాయపడ్డట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్లో ఇద్దరు మరణించినట్టు తెలుస్తోంది. ఆ దేశాలపై దాడులు చేయబోం: పెజెష్కియాన్

ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులను ఎదుర్కొనే క్రమంలో గల్ఫ్ దేశాలపైనా దాడులకు దిగినందుకు వాటికి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు తెలిపారు. తమకసలు వాటిపై దండెత్తే ఉద్దేశమే లేదన్నారు. "ఆ దేశాల నుంచి తమపై దాడులు జరిగితే తప్ప ఇకనుంచి వాటిపై దాడికి దిగబోం. మా నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది"అని ప్రకటించారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసినట్టుగా ఆ దేశానికి లొంగిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ తమ మతిలేని దాడులను పూర్తిగా నిలిపేసేదాకా వాటిని తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తూనే ఉంటామని ప్రకటించారు. కానీ ట్రంప్ మాత్రం ఇరాన్ ఇప్పటికే పూర్తిగా ఓడిపోయిందని చెప్పుకొచ్చారు. పెజెష్కియాన్ ప్రకటనే అందుకు నిదర్శనమన్నారు. "పశ్చిమాసియాను పూర్తిగా తన చేతిలోకి తీసుకోవాలని ప్రయతి?నంచిన ఇరాన్ ఇప్పుడు తానే అతి పెద్ద ఓటమి పాలైంది. మా దాడుల తీవ్రత వల్లే గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పింది. తద్వారా వాటికి లొంగిపోయింది. ఇరాన్ తోటి గల్ఫ్ దేశాల చేతుల్లో ఓడటం వేల ఏళ్లలో ఇదే తొలిసారి. ఇందుకు పశ్చిమాసియా దేశాలన్నీ నాకు ధన్యవాదాలు తెలిపాయి"అన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్దతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఙానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

# 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

హైదరాబాద్: ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఙాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

# నేడు టి20 వరల్డ్ కప్ ఫైనల్

అహ్మదాబాద్: టి20 ప్రపంచ కప్‌లో రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచి ఇప్పుడు మూడో టైటిల్‌పై గురి పెట్టిన జట్టు ఒకవైపు...తొమ్మిది ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా ట్రోఫీని అందుకోలేకపోయిన జట్టు మరోవైపు... ఒక టీమ్ టోర్నీ గెలిస్తే తొలిసారి 'ట్రిపుల్' సాధించిన జట్టు కావడంతో పాటు సొంతగడ్డపై నెగ్గిన తొలి టీమ్‌గా కొత్త చరిత్ర సృష్టిస్తుంది. మరో టీమ్ గెలిస్తే సుదీర్ఘ కాలంగా అందకుండా ఊరిస్తున్న వరల్డ్ కప్ కల నెరవేరుతుంది. ఇలాంటి అంచనాల మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో నేడు డిఫెండింగ్ చాంపియన్ భారత్, న్యూజిలాండ్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగనుంది. స్వదేశంలో టీమిండియా విజయంపై అభిమానులు భారీ ఆశలతో ఉండగా... కివీస్ తమ స్థాయికి మించిన ప్రదర్శనను కనబర్చాలని పట్టుదలగా ఉంది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన ఇదే మైదానంలో టి20 వరల్డ్ కప్ ఫైనల్ గెలిచి ట్రోఫీని అందుకోవాలని సూర్యకుమార్ బృందం భావిస్తోంది.

**వరుణ్ స్థానంలో కుల్దీప్!**

ప్రపంచకప్‌లో భారత్ ప్రదర్శన చూస్తే ఇప్పుడు ఫైనల్ కోసం తుది జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం కనిపించడం లేదు. కానీ 'సూపర్ ఎయిట్స్' దశలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పేలవ ఆట జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. గతంలో ఎంత ఘనంగా బౌలింగ్ చేసినా టి20ల్లో తాజా ఫామ్ కీలకం. దాదాపు 12 పరుగుల ఎకానమీతో అతను 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. వరుణ్ మిస్టరీని ప్రత్యర్థులు ఛేదించినట్లుగా కనిపిస్తోంది. టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఇదే భావిస్తే అతని స్థానంలో ఎడంచేతి వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం దక్కవచ్చు. ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై కూడా కాస్త సందేహం ఉన్నా... ఒంటిచేత్తో ఆట స్వరూపాన్ని మార్చే అతడిని పక్కన పెట్టే ఆలోచన చేయకపోవచ్చు. సంజు సామ్సన్ గత రెండు మ్యాచ్‌లలో చెలరేగిన విధంగా మరో నాకౌట్ మ్యాచ్‌లోనూ ఆడితే జట్టుకు తిరుగుండదు. సూర్యకుమార్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా సత్తా చాటితే భారీ స్కోరు ఖాయం. చివర్లో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ వేగంగా అందించే అదనపు పరుగులతో ప్రత్యర్థికి టీమిండియా సవాల్ విసరడం ఖాయం. ముందుగా బ్యాటింగ్ చేస్తే మరోసారి 200కు పైగా స్కోరు చేస్తే జట్టు నిశ్చింతగా ఉండవచ్చు.




# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి: కల్లూరి మల్లేశం...

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య:** ఆలేరు సీపీఎం మండల కార్యాలయంలో శనివారం రోజున మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభం లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఎన్నికల కోడ్ పేరు చెప్పి కాలయాపన చేసి ఎన్నికల కోడ్ ముగిసిన ఇంత వరకు ఇవ్వకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళకు ఇస్తామన్న 2500 రూపాయలు ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా నూతన పింఛనులు మంజూరు చేయడం లేదని, అర్హులైన పేద ప్రజలకు పింఛను మంజూరు చేయాలని, రానున్న వేసవి కాలంలో గ్రామాలలో మంచి నీటి కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు . అలాగే గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను అధ్యయనం చేస్తూ మార్చి 8 నుండి మార్చి 31 వరకు ఇంటింటికి వెళ్లే కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ,మండల కార్యదర్శి సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, నల్ల మాస తులసయ్య , పిక్క గణేష్, శంకర్ రావణ్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కోడంగల్ మండల అధ్యక్షులుగా మొగులప్ప నియామకం

### జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత నియామకం

**వికారాబాద్, మార్చి 07(ప్రభాత సూర్య):** వికారాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత,కోడంగల్ మండలం అధ్యక్షులుగా చాకలి మొగులప్ప ను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కండువా కప్పి సంఘం లోకి ఆహ్వానం పలుకుతూ వారిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ. ఈసందర్భంగా నూతన సభ్యుడు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పుజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి ప్రయోజనాలకోసం చైతన్యం కోసం,వారి అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని మా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీసే బీ జే పీ మోడీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి..

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య:** గ్రామీణ పేదలను ఉపాధికి దూరంచేసే బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చిన వీ బీ జీ రామ్ జీ పథకాన్ని,మోడీ ప్రభుత్వ కుట్రలను త్రిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత గ్రామీణ శ్రామిక మహిళలకు పిలుపు నిచ్చారు. శనివారం రోజున ఆలేరు ఆర్య వైశ్య భవనం లో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంను ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే వి బి జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకిస్తూ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీ ఓ డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్.సీత మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ఆర్ఎస్ఎస్- బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్టు దాడిని తీవ్రతరం చేయడమే కాకుండా కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించలేని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తుందని,అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు పూనుకున్నదని ఆ నేపథ్యంలోనే ముందుకు వచ్చిన విబి జీరాంజీ పథకమని, ఈ పథకం అమలు మూలంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గ్రామీణ పేదలు,శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు రావాలని





కోరారు.నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ,అభయ,దిశ తదితర ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై,పసిపిల్లలపై, వృద్దులపై,ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుంచి కాపాడే మహిళా డాక్టర్ల పై గ్యాంగ్ రేఫ్ లు,మర్డర్ లు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం సిగ్గనిపించడంలేదని విమర్శించారు.కులం పేరుతో దళితులను హత్యలు చేస్తున్నారని పరువు హత్యలకు పాల్పపడుతుంటే నివారణ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వమనేదే ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ,నాయకురాలు కొంగరి ప్రమీల,గడ్డం పద్మ,కొంగరి యాదమ్మ, దార సుగుణ,ఇక్కిరి మాధవి, కొమ్మిడి లత, బోయిని లక్ష్మి , డొంకెన లచ్చి నర్సమ్మ,కటకం లక్ష్మి,బోగా జ్యోతి, బత్తిని శ్యామల,గడ్డం మంజుల,గుజ్జ పద్మ, కుర్రి లలిత,మచ్చ కవిత,బేతి బాలమణి,వంగ బాలమణి,మంగలంపెల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉంది

## యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి- వెంకటరమణ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి07(ప్రభాత సూర్య):** రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉన్నదని, డిమాండు కు తగ్గట్లుగా సరఫరా చేస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకున్న వారికీ సరఫరా వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రబీ సీజన్ లో మండల వ్యాప్తంగా 15,000 ఎకరాల లో వరి పంట సాగులో ఉండగా ప్రతి ఎకరాకు 2 బస్తాల యూరియా ను చల్లడం జరుగుతుందని ఈలెక్కన 30,000 యూరియా బస్తాలు అవసరం ఉండగా ఇప్పటికే 48,000 యూరియా బస్తాలను ఈ మండలానికి సరఫరా చేశామన్నారు. ఆలస్యంగా ఇంకా వరి సాగు అయితే మరో 20,000 బస్తాలాను సరఫరా చేయుటకు జిల్లా



యంత్రంగం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. వాతావరణ పరిస్థితి వైవిధ్యాల వల్ల పైరు లో ఎదుగుదల తక్కువ ఉన్నదని కొందరు రైతులు మోతదుకు మించి యూరియాను వాడుతున్నారని ఇలా వాడటం వల్లన పంట దిగుబడి తగ్గడం తో పాటుగా భూసారం దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందన్నారు. పాడి పంట లో భాగంగా పశువుల పేడ, గొర్రె, మేకల ఎరువులను ఉపయోగించి ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేయాలని అన్నారు. అక్రమాలు, దుర్వినియోగం అరికట్టవచ్చానే ఉద్దేశం తో ప్రభుత్వం ఈ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని, అవసరం ఉన్నా రైతులు తీసుకొని ఉంటే సమస్యలు వచ్చేవి కావని , పత్తి సాగు రైతులు కూడా బుకింగ్ చేసి ముందస్తు గా నిల్వ చేయడం తో అక్కడక్కడా సమస్య ఏర్పడిందని తోలుత ఇబ్బందులు కల్గుతున్న వచ్చే సీజన్ నాటికీ కొరత లేకుండా ప్రభుత్వం యంత్రంగం ముందు చూపుతో నిల్వలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పూజ ఏఈఓ , పిఎసిఎస్ సీఈఓ శేఖర్, సిబ్బంది యాదయ్య, శంకర్ వెంకట్,నోముల మాధవ రెడ్డి, జక్కిడి బాల్ రెడ్డి, ఏపూరి సతీష్, రతిపల్లి యాదయ్య జక్కిడి చంద్రారెడ్డి, ముత్యాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవలు

**మహిళలు ఎదుర్కొంటున్న సామజిక, పురుషాధిపత్య రుగ్మతలపై సంఘటితంగా ఉద్యమించాలి**

**ప్రగతిశీల మహిళా సంఘం (POW)- రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ**

**చెరుకు లక్ష్మి హంస పౌండేషన్ చైర్మన్**

**శ్రామిక మహిళల ఉపాధిపై మోడీ ప్రభుత్వం దాడి: ఎం. దేవిడ్ కుమార్**

**సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ**

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి( మార్చ్ 7)ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రగతిశీల మహిళా సంఘం (గ్రాఘ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు సిలువేరు సునీత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభను నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ,, హంస పౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి లులి పాల్గొని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల పై పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు




పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, బడ్జెట్లో కోతలు విధిస్తూ క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ చట్టాన్ని రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. పేరు మార్చిన ఈ పథకానికి 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు ఖర్చులు భరించాలని నిర్ణయించడం అంటే దాన్ని క్రమంగా ఎత్తివేసే ఆలోచనేనని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చట్టాలలో మార్పులు చేస్తూ ముఖ్యంగా మహిళ శ్రామిక వర్గంపై భారాలు మోపడానికి పూనుకున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. సామాజిక భద్రత కరువయిందని అన్నారు. మహిళలు పురుషాధిపత్యంపై ఉద్యమిస్తూనే సామజిక, రాజకీయ చైతన్యం పెంచుకొని పోరాడాలని, మహిళలపై వేధింపులపై స్పందించి, సామజిక రుగ్మతలపై గొంతేత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఏ.ఐ.కే.యం.ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, పి.ఓ. డబ్ల్యూ నాయకులు మాగి చైతన్య, గజ్జి లక్ష్మి, రావుల తారమ్మా, మామిడోజు నాగలక్ష్మి, వేముల చైతన్య, బొంగరాల జోష్ణ, పద్మ, రజిత, అండమ్మా, మణెమ్మ, స్వరూప, యశోద తదితరులు పాల్గొన్నారు.

...ఇట్లు...

పజ్జూరు ఉపేంద్రమ్మ
ప్రగతిశీల మహిళా సంఘం
(POW) జిల్లా కార్యదర్శి

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఆనందం అంబరంను తాగిన వేళ జడ్పీహెచ్ఎస్ నారాయణపూర్ స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన వేడుకలకు విద్యార్థులు చక్కని వస్త్రాదరణతో తో విచ్చేసి ఉపాధ్యాయుల పాత్రను శనివారం సమర్థంగా విద్యార్థులు నిర్వహించారు. వారు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అన్ని బాధ్యతలో కెల్లా ఉపాధ్యాయ పాత్ర అతి క్లిష్టతరం అయినా పాత్రగా అభివర్ణించారు. ఈ పాత్ర నిర్వహిస్తూ అనేక రకాలైన విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతునా ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ పాత్రను సమర్థంగా నిర్వహించారని భవిష్యత్తులో వారు ఇలాంటి ఉన్నత పదవులు పొంది దేశ ప్రగతిలో తమ వంతు కృషి చేయాలని ఆక్షాసించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో ఎంపీగా కే సందీప్, కలెక్టర్ గా సిహెచ్ వైష్ణవి, డిప్యూటీ కలెక్టర్ గా యు తేజశ్రీ, డీఈవోగా కే వాణి, సబ్ డివోగా కుష్బూ, ఎమ్మెల్యేగా లక్ష్మి తేజశ్రీ, ఎమ్మెల్సీగా ఎస్ డి ఉమర్, ఎమ్మార్వో గా ఎం కీర్తన, ఎంపీపీగా నాగ విగ్నేష్, ఎంపీడీవో గా ప్రవలిన్, ఎంఈఓ గా శిరీష, సర్పంచ్ గా భవాని, ప్రధానోపాధ్యాయురాలుగా బి నవ్య శ్రీ తమ తమ పాత్రలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె అనిల్ కుమార్, ఎం మోహన్ రావు, డి మాధురి, సిహెచ్ బిక్షం రెడ్డి, వై రజిని దేవి, వి సంధ్యారాణి, డి ఉమామహేశ్వరి, కే కళావతి, బి ముత్యాలు, రేఖ, బి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూం ఇండ్ల సమస్యల పరిష్కారానికి వినతి

**రామకృష్ణాపూర్ మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు పాత పోలీస్ స్టేషన్ సమీపం లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. శు క్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడు దండు సదానందం, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య సమక్షంలో మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. తాగునీరు, మంచినీటి సౌకర్యం, అంతర్గత సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇండ్లలో ఎవరూ నివసించకపోవడంతో అల్లరి మూకలు ధ్వంసం చేస్తున్నారని, రాత్రిపూట పోలీసుల నిఘా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్ సంబంధిత అధికారులకు సూచించారు.


## ప్రజలచెంతకే పాలన సమస్యల పరిష్కారమే మా ధ్యేయం




**గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి 7:** గట్టుపల్ మండలం వెల్మకన్నె.గ్రామంలో.ప్రజా పాలన - 99 రోజుల ప్రగతి ప్రణాళిక.లో భాగంగా మన వెల్మకన్నె గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య మరియు అభివృద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి ప్రధాన పనులు.గ్రామంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షణ.మంచినీటి సరఫరా మరియు వీధిదీపాల సమస్యల తక్షణ గుర్తింపు - పరిష్కారం.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు బస్టాండ్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు ఈ కార్యక్రమం లో.ఉప-సర్పంచ్ , గంగనబోయిన మహేష్ వార్డు నెంబర్ లు ఆవుల ప్రేమ్ సుందర్ భీమనపల్లి రమేష్ భీమనపల్లి యశోద అచ్చయ్య దోటి నిశాంత , గ్రామ కార్యదర్శి కృష్ణ,మహిళా సంఘం అధ్యక్షులు భీమనపల్లి పారిజాత వివోలు, రిజ్వానా స్వరాజ్యం అంగన్వాడీ టీచర్లు వనజ సంతోష.ఆశ వర్కర్లు సునీత రాజేశ్వరి గ్రామ ప్రజలు రావుల ఎల్లప్ప.టేకుమడ్ల కృష్ణ పర్సగొని సత్తయ్య టేకుమడ్ల మహేష్ , భీమనపల్లి రాజు భీముని పెల్లి లింగస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది పెట్టు గల శేఖర్ భీమనపల్లి సుమన్ గోస్కొండ లచ్చయ్య ధోటి నరసింహ తదిపర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దిలీప్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, సభ్యులు**





**కూకట్ పల్లి, మార్చి 07 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, చీఫ్ అడ్వైజర్ శ్రీ రాముల వెంకటేష్, కోశాధికారి ఎస్ శంకర్ రావు దిలీప్ కుమార్ గౌడ్ కు పూలే బొకే అందించి శాలవ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, కాలనీ ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ మాతో ఉండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ బాలరాజు,నాగేందర్, వాణీ,అనిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చక్కటి వేషధారణతో పాఠశాలకు విచ్చేసి తోటి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించినారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని ఉపాధ్యాయ వృత్తితో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి దేశ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అన్ని రకాలుగా సమాజానికి అవసరపడే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మన గ్రామానికి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తేవాలని కోరారు....ఈ కార్యక్రమంలో ఎంపీగా సూరజ్, ఎమ్మెల్యేగా సాయి కృష్ణ ,ఎమ్మార్వో గా చైతన్య ,చైర్మన్ గా అక్షయ ,కలెక్టర్గా అవంతిక ,డిప్యూటీ కలెక్టర్గా శృతిక ,డి ఈ ఓ గా తపస్య ,ఎండిఓ గా సహస్ర డిప్యూటీ డిఈఓ గా శాన్వి,



ప్రధానోపాధ్యాయులుగా ఉజ్వల, కృష్ణ కౌశిక్, పాల్గొన్నారు.... ఉపాధ్యాయులుగా హేమాశ్రీ ,మోక్ష ,అక్షిత, హరీషామహవిష్, అయాన్ ,దీక్షిత్, మనస్విత్ ,అభిరాం, ప్రణీత్ ,స్రవంతి, ఐశ్వర్య ,హర్షిత, సాత్విక ,శ్రీనిధి ,శ్రీలక్ష్మి, దుర్గాదేవి, వర్షిత్, మహేష్ ,ప్రణయ్ ,లు పాల్గొన్నారు చక్కగా విద్యాబోధన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతి ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు...

## పేదవారి ఆకలి తీరుస్తున్న హోప్ పౌడేషన్...



చందానాగర్ ప్రభాత సూర్య :ఆకలితో ఉన్న పేదవారి కడుపునింపాలనే లక్ష్యంతో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సుమారు మూడు సంవత్సరాల క్రితం శనివారంనాడు చందానగర్లోని గంగారం. ఉడా కాలనీలోని హోప్ కార్యాలయం వద్ద అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఈ శనివారం 174వ వారం హోప్ ఆద్వర్యంలో అన్న వితరణ నిర్వ" హించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో సుమారు 2150 మంది పాల్గొని భోజనాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ అందుబాటులో లేకపోయిన వారి పిబ్బంది ఎదావిధిగా అన్నని తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూసుకుంటున్నారని, మంచి భోజనం పెట్టి తమ కడుపు నింపుతున్న హోప్ చైర్మన్ చల్లగా ఉండాలని భో జనానికి విచ్చేసి వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రణించాలి


**పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి**




**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రభాత సూర్య) :** విద్యార్థులు చిన్నతనం నుంచి అన్ని రంగాల్లో రాణించాలని కూకట్ పల్లి జోన్ వెంకటేశ్వర నగర్ డివిజన్, పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని రెయిన్‌బో హై స్కూల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రీ-ప్రైమరీ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల కర్సస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.ధర్మారావు, రెయిన్‌బో హై స్కూల్ ప్రిన్సిపల్ సునీత, షాపూర్ బ్రాంచ్ ప్రతినిధి హరీష్, లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి తో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# డిండి ఎత్తిపోతల పథకానికి వెన్నుపోటు పొడుస్తున్నా పట్టించుకోని నల్లగొండ జిల్లా మంత్రులు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(ప్రభాత సూర్య ):** డిండి ఎత్తిపోతల ద్వారా శివన్నగూడెం రిజర్వాయర్ కు కృష్ణా జలాలను తెచ్చి అక్కడినుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ను ఏర్పాటుచేసి,సంస్థాన్ నారాయణపురం మండల రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఇవాళ భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన మండల కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీశైలం నీటిని తరలించుటకు గాను పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు 1.50 టీఎంసీ మరియు నల్లగొండ జిల్లాకు 0.50 టీఎంసీ నిర్ణయం జరిగినది. ఇందులో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుండి 437.00 మీ. లెవెల్ నుండి వట్టేం రిజర్వాయర్ కు నీటిని పంపు చేయుటకు ప్రాజెక్టు పూర్తి చేయబడినది. డిండి కాల్వకు మాత్రం కుంటి సాకులతో 440 మీ. లెవెల్ నుండి నీటిని తీసుకోవడానికి నిర్ణయం చేశారు. 3 మీ. పైకి పెట్టుట ద్వారా డిండి కాల్వకు నిర్ణయించబడిన 6000 క్యూసెక్కులకు బదులుగా 1500 క్యూసెక్కులు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. ఇట్టి నిర్ణయంలో మహబూబ్ నగర్ సిఇ, డిజైన్ల సిఇ చేసిన మోసానికి ఇఎన్సి వంతపాడి రిటైర్ అయ్యే రోజున 31.01.2026 న సంతకం చేసి వెళ్ళినాడు. జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరొక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉండి కూడా మన ప్రాంతానికి మన జిల్లాకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని పట్టించుకోక పోవడం విచారకరం, స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన ప్రతిపాదనకు తూట్లు పొడిచి వేల కోట్లు ఖర్చు చేసి కూడా ఫ్లోరిన్ బాధితులకు మంచినీరు,లక్షల మందికి మంచినీరు మునుగోడు, దేవరకొండ,ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజక వర్గాలకు మంచినీరు, సాగునీరు, పరిశ్రమలకు శివన్నగూడెం రిజర్వాయర్ (రాచకొండ లిఫ్టు ద్వారా) ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ ఇంకా ఎన్నో వ్యవస్థలకు నీరు ఇవ్వడానికి చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థం అయ్యే పరిస్థితి ఏర్పడింది.కావున పంపకాల ప్రకారం నీరు పొందుటకు ఏదుల రిజర్వాయరు రెండు వైపులా ఒకే లెవెల్ అనగా 437 మీ. నీరు తీసుకొనుటకు ఉంచి డిజైన్ల సిఇ చెప్తున్న కుంటి సాకుకు బదులుగా ఇతర ఇంజనీరింగు ఆలోచన చేసుకొని మునుగోడు నియోజకవర్గం రైతాంగానికి సంస్థాన్ నారాయణపురం మండల రైతాంగానికి ఈ జిల్లా మంత్రులు పనిచేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉద్యమానికి తెరలేపుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా మంత్రులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, జిల్లా నాయకులు వంగరి రఘు,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉప్పాగుల గిరిబాబు గౌడ్ నారాయణపురం 3వ వార్డు సభ్యులు సింగం బిక్షపతి సీనియర్ నాయకులు నాయకులు బద్దం యాదయ్య గౌడ్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ, కోవూరు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి



మిర్యాలగూడ మార్చి 7:-( ప్రభాత సూర్య): ఆలయ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంకు చెందిన పి.అజయ్ కుమార్ ఒన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 665 (కుంట శిఖం) 666, 667, 668, 706 (కుంట శిఖం)లలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న భూమి తమ తాత పందిరి మట్టపల్లి సోదరులు పెద్ద సైదయ్యలకు చెందిన భూమి ఉండేదని అందులో 1.01 గుంట భూమిని నాటి జన్మభూమి పథకంలో రోడ్డుకు దానం ఇచ్చారని, సర్వే నెంబర్ 665, 706లలో 0.01 గుంట భూమిని ఆలయం కొరకు ఇచ్చారన్నారు. సదరు భూమిని ఇదే ప్రాంతానికి చెందిన వ్యక్తి తన సతీమణి పేరుతో ఉందని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. విచారణ జరిపి కబ్జాదారులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఇటీవల సెల్ ఫోన్ లో వస్తున్న యాప్స్‌తో విద్యార్థిని, విద్యార్థులు దూరంగా ఉండాలి : సీడీపీఓ రేఖల మమత


**మిర్యాలగూడ మార్చి 7:- (ప్రభాత సూర్య):** విద్యార్థిని, విద్యార్థులు సెల్ ఫోన్ లో వస్తున్న యాప్స్ తో దూరంగా ఉండాలని ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. ప్రాజెక్టు పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ లోని బకాల్వాడ జడ్పీ హై స్కూల్ లో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్ చైల్డ్ పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆడపిల్లలు మధ్యకాలంలో మొబైల్ లో అనేక రకాల యాప్స్ వలన కలిగే నష్టాలను, ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు ఎలాగురవుతున్నది, వారు తమ ప్రాణాలను కూడా చాలిస్తున్నారన్నారు. దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవడం జరుగుతుం దన్నారు . ఇలాంటి క్రైమ్స్ కు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకూడదని ఏదైనా అపాయం ఉన్నట్లయితే 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరవేయాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల కు18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తయ్యేంత వరకు వివాహాలు చేయరాదన్నారు.బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ



చట్టపర శిక్షలకు అర్హులవుతారన్నారు. ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్ల ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలని అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 181, 1098, 100లకు కాల్ చేసి తెలపాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి తెలిపారు. పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోకూడదని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమ బేగం మహమ్మద్, హెడ్ మాస్టర్ కరుణాకర్ రెడ్డి, టీచర్స్ మాధవి, పద్మావతి, శ్రీదేవి, గిరిజ, భాను, స్వాతి, ఉదయకుమారి, అనిత, స్కూల్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, షబానా స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

## టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రభాత సూర్య):** వసంత నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయన సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వసంత నగర్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ను కాంగ్రెస్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గాలి బాలాజీ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సాయిబాబు చౌదరి, నవీన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావు, నాయకులు గంధం రాజు, దేశల్, రంగమోహన్, గోపాల్ చౌదరి, శివ చౌదరి, మధు, రామకృష్ణ, వినోద్, రవి కొంగర, సుధాకర్, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు ప్రబలకుండా ఉంటాయి

## కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రభాత సూర్య) :** ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. శనివారం వివేకానంద నగర్ డివిజన్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు దోమల నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పాల్గొని కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు దోమల నిర్మూలన గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో వీలైనంతవరకు శుభ్రంగా ఉంచడానికి మేము సాయ శక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎన్ మూర్తి, టైగర్ పురుషోత్తం, సూర్యనారాయణ, కిషోర్, సునీత, సునీల్ పటేల్, నరేందర్ రెడ్డి, శీను, నాని, చల్లారావు, అంజి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ చాముండేశ్వరి కాలనీ అధ్యక్షులు, కార్యదర్శి, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీ కాలుని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతూ ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా నిర్వహిస్తుం టారని అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు మార్చి 7 ప్రభాత సూర్య:** పెబ్బేరు మండల తోమాలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా అఖిల . ఉపాధ్యాయునిలుగా అంజలి, భారతి, అమూల్య, మీనా కుమారి.పి ఈ టి గా పూజ. ఉపాధ్యాయుడిగా కురుమూర్తి. వారు విద్యార్థులకు చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ . గ్రామ నాయకులు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కీర్తి . భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిట్టెమ్మ పాల్గొనడం జరిగింది

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

## జిల్లా కలెక్టర్ గా చిలువేరు వైష్ణవి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(ప్రభాత సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా జిల్లా కలెక్టర్ గా చిలువేరు వైష్ణవి తమ విధులను నిర్వర్తించారు.. జిల్లా కలెక్టర్ గా ప్రతిభ కనబరిచిన వైష్ణవి ని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రభాత సూర్య// మాడ్గులపల్లి (మర్చి 7 ) ప్రతీనిది :** మాడుగుల పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాలలో శనివారం మాడుగుల పల్లి మండలం లోని సిత్యాతండ గ్రామపంచాయతీ పరిధిలోని పుచ్చకాయల గూడెం గ్రామానికి చెందిన మాడ్గుల యాదగిరి ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ , ధరణి కంప్యూటర్ ఆపరేటర్ షేక్ షమీనా తో పాటు కేజీబీవీ పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి మార్చి 8 ఒక ముఖ్యమైనసందర్భమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 1908లో న్యూయార్క్‌లో



జరిగిన మహిళా సమ్మె నుండి ఉద్భవించిందని. 1911లో డెన్మార్క్‌లో మొదటిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని అధికారికంగా గుర్తించిందని ,ప్రతి సంవత్సరం, ఈ దినోత్సవం ఒక నిర్దిష్ట ఇథమ్‌తో జరుపుకుంటారని,ఉదాహరణకు, 2026 ఇథమ్ "డిజిటల్ తరంలో మహిళల పాత్ర" అని భావిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందించిన మాడ్గుల యాదగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది సబిత నాగలక్ష్మి శిరీష పార్వతి దేవి కవిత శ్వేత మున్నీసా బేగం శ్రీదేవి లలిత షాహిన్ ఫాతిమా రమణమ్మ చంద్రిక శైలజ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేదవాడి పరిష్కారానికి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

## జెండా ఊపి ప్రారంభించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్




**పెబ్బేరు మార్చి. 7 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుకు చేరేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కీమ్యా నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం పెబ్బేరు మున్సిపాలిటీలో శనివారం ప్రారంభించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ కీమ్యా నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం రెండో వార్డు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల ముంగిటకే పరిపాలనను తీసుకురావడమే 'ప్రజా పాలన' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోనూ షెడ్యూల్ ప్రకారం దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజలు సమర్పించే దరఖాస్తులను అత్యంత పారదర్శకంగా పరిశీలిస్తామన్నారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అద్భుత అవకాశాన్ని పెబ్బేరు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించినట్లు తెలిపారు. తదనంతరం ఆదివారం మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ మహిళా సిబ్బందిని మున్సిపల్ పాలకవర్గం మరియు అధికారులు వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, శివ సాయి.మున్సిపల్ కమిషనర్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలేరు మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్స్ వార్డుల పర్యటన...

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని 8,12 వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలను 99 రోజుల ప్రణాళిక కార్యాచరణ భాగంగా శనివారం రోజున మున్సిపల్ చైర్మన్ మరియు పాలకవర్గంతో పరిశీలించారు. వార్డులో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారిగా సమస్యలో నివేదికను రూపొందించి పరిష్కార మార్గాలను చూపుతామని తెలిపారు. కాలనీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ , వైస్ ఛైర్మెన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జెట్ట నిరజ సిద్ధులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, పాసికంటి సంపత్, బీజని కళ్యాణి మధు, బొట్ల సంపత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, ముదికొండ శ్రీకాంత్, శికిలం శీను, మోర్తాల మోహన్ రెడ్డి, అబ్బులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో చేపట్టిన పరిసరాల పరిశుభ్రం



**మిర్యాలగూడ , మార్చి 7:- (ప్రభాత సూర్య) :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరూ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి డి.ధర్మానాయక్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, తావూరియా, అనిత జ్యోతి, అశ్విని, స్వామి, జంగయ్య జానయ్య, లక్ష్మణ్, మీనా పాల్గొన్నారు.

## 55వ, జాతీయ భద్రత వారోత్సవాలు




**నల్గొండ ప్రభాత సూర్య :** సందర్భంగా విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో, వివిధ రకాల కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా, సేఫ్టీ స్లొగన్స్, మరియు డ్రాయింగ్, పోయెమ్స్, మరియు ఎస్సే రైటింగ్, నాలుగు, రకాల కాంపిటీషన్స్ లో, రెండు ఫస్ట్ ప్రైజులు, మరియు, రెండు సెకండ్ ప్రైజులు, సామి వెంకన్న ఐ ఎన్ టి యు సి మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు సాధించడం జరిగింది, ఇందుకు, ప్రోత్సహించినటువంటి విశాఖ మేనేజ్మెంట్ వారికి, విశాఖ కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, మాలాంటి పార్టీస్పేట్ సైన్స్ ని, ప్రోత్సాయిస్తున్నటువంటి, విశాఖ ఇండస్ట్రీస్ ఇంచార్జ్, శ్రీనివాస రెడ్డి హెచ్ఆర్ డిపార్ట్మెంట్ కి సేఫ్టీ ఆఫీసర్ శ్రీనయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియాచెస్తున్నారు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నటువంటి, నల్లగొండ జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఆఫ్యాక్టరీ, జంగయ్య పాల్గొని, ఈ యొక్క ప్రోగ్రాం అనే విజయవంతం చేయడం జరిగింది, అదేవిధంగా, విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో, రూలింగ్ యూనియన్, వారికీ ధన్యవాదాలు తెలిపారు.

# మిర్యాలగూడలో ఈనెల 9 నుండి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు

**నందిని అవార్డ్స్ 2026 అందజేస్తాం .. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు రామావతారం, కృష్ణమూర్తి**



**మిర్యాలగూడ మార్చి 7:- (ప్రభాత సూర్య) :** రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, ఎఫ్.డి.సి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు ఈనెల 9 నుండి ఈనెల 15 వరకు వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు టి.రామచంద్రరావు పర్యవేక్షణలో నిర్వహించనున్నట్టు అధ్యక్షులు పి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పి వెంకటలక్ష్మినారాయణశర్మలు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నాటక నాటిక పోటీలు నిర్వహించే వేదిక కళాభారతి మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాటకొత్సవాలను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభిస్తారని ఎంపి కె. రఘువీర్రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు, ప్రతిభ కనబరిచిన కళాకారులకు నందిని అవార్డ్స్ 2026 అందజేయనున్నామని తెలిపారు. ఈనెల 9 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణ మండోదరి పద్య నాటకం మహబూబ్ నగర్ జిల్లా నవజ్యోతి కళామండలి జడ్చర్ల వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం తడకమళ్ళ రామచంద్రరావు రచించిన నాటకాల అవిష్కరణ, రాత్రి 7 గంటలకు త్యాగ శ్యామ దీక్ష తార్ ఆరాధన సప్తహంలో భాగంగా ఎన్ సి ఆర్ సంగీత పరిషత్ ద్వారా సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 10 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 2:30 గంటలకు శివ లీలలు పద్య నాటకం, కడప జిల్లా పొద్దుటూరు శ్రీ వెంకట సాయివెలుగు కళాకారుల సమాజం సాయంత్రం 5 గంటలకు గుంటూరు జిల్లా తెనాలి , అద్దేపల్లి ఆరాధ్య ఆర్ట్స్ వారిచే ఎవరు సాంఘిక నాటిక ప్రదర్శించబడుతుందన్నారు సాయంత్రం 6 :30 గంటలకు తరమెల్లి పోతుంది సాంఘిక నాటిక, గుంటూరు జిల్లా శ్రీ కరుణం సురేష్ మెమోరియల్ థియేటర్ చే, అభినయ ఆర్ట్స్ గుంటూరు, రాత్రి 8 గంటలకు ఇంద్రప్రస్థం సాంఘిక నాటిక, గుంటూరు జిల్లా అభినయ ఆర్ట్స్ చే ఇంద్రప్రస్తం సాంఘిక నాటిక ప్రదర్శించబడుతుందన్నారు. ఈనెల 11 ఉదయం 10 గంటలకు పాటల పోటీలు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నవ క్రాంతి కల్చర్ అసోసియేషన్ భక్త ప్రహ్లాద, సాయంత్రం 6 గంటలకు ఉరి సాంఘిక నాటిక వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు. రాత్రి 7:15 గంటలకు వేదాంతం సాంఘిక నాటిక శ్రీ షిరిడి సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి, రాత్రి 7:15 గంటలకు శ్రీ షిర్డీ సాయి కల్చరల్ బివికె క్రియేషన్స్ కాకినాడ తితీక్ష సాంఘిక నాటిక, ఈనెల 12 ఉదయం 10 గంటలకు పాటల పోటీలు, మధ్యాహ్నం 2 గంటలకు హర్ష క్రియేషన్స్ విజయవాడ చెరిగిపోని చిరునామా సాంఘిక నాటిక. మధ్యాహ్నం 3:30 గంటలకు టిబిఆర్ హైదరాబాద్ త్యాగశీలి దబీధీ మహర్షి పద్య నాటిక . రాత్రి 7 గంటలకు నటరాజ డ్రామాటిక అసోసియేషన్ పెందుర్తి విశాఖపట్నం నీళ్లు సాంఘిక నాటిక. రాత్రి 8:15 గంటలకు మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్ వివాహబంధం సాంఘిక నాటిక, ఈనెల 13 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు మోహిని భస్మసురా పద్య నాటకం అక్కినేని సాంస్కృతిక సమాజం విజయనగరం చె మోహిని భాస్మాసుర పద్య నాటకం, సాయంత్రం 6 గంటలకు గేమ్ సాంఘిక నాటిక సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ గేమ్ సాంఘిక నాటకం, సాయంత్రం 7:15 గంటలకు గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ అమ్మ చెక్కిన బొమ్మ సాంఘిక నాటిక, ఈనెల 14 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ ఖడ్గ తిక్కన్న పద్య నాటకం డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ ఆధ్వర్యంలో ఖడ్గ తిక్కన్న పద్య నాటకం . రాత్రి 7 గంటలకు ఇది కొత్త కథ సాంఘిక నాటిక డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ ఆధ్వర్యంలో ఇది కొత్త కథ సాంఘిక నాటకం, ఈనెల 15 ఉదయం 10 గంటలకు కర్నూలు టీజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో సై సైరా నరసింహారెడ్డి పద్య నాటకం, మధ్యాహ్నం 2:30 గంటలకు రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్ద మేరంగి పార్వతీపురం మన్యం ఆధ్వర్యంలో యమతీర్పు సాంఘిక నాటకం, మధ్యాహ్నం 3: 30 గంటలకు శ్యామలాంబ ఫైనాన్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో స్త్రీ సూక్తం నాటకం ప్రదర్శిస్తారని, రాత్రి 7 గంటలకు ముగింపు సభలో బహుమతుల, నందిని అవార్డులు 2026 ఉత్తమ కళాకారులకు బహుకరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక, నాటిక పోటీలు జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కళా కేంద్రం ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, సభ్యులు సరస్వతి, శైలజ, సిహెచ్. బాబురావు, పి. శ్రీనివాస్ రావు, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే భవిష్యత్తులో అభివృద్ధి చెందుతారు







**సెంట్రల్ జీఎస్టీ (అపీల్స్) కమిషనర్ సాధు నరసింహా రెడ్డి**

**ఘనంగా కేబీ స్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలు**

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనీ సెంట్రల్ జీఎస్టీ (అపీల్స్) కమిషనర్ సాధు నరసింహా రెడ్డి అన్నారు.జీహెచ్ఎంసీ పరిధి తొర్రూరు డివిజన్ లోని బ్రాహ్మణపల్లి కేబీ స్కూల్ 29 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సెంట్రల్ జీఎస్టీ (అపీల్స్) కమిషనర్ సాధు నరసింహా రెడ్డి, ప్రత్యేక అతిథిగా సైకాలజిస్ట్ డాక్టర్ రాజా గున్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం కేబీ స్కూల్ చైర్మన్ సీఎన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. సమగ్ర విద్యతో పాటు శారీరక దారుఢ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో సెల్ఫోన్లు, టెలివిజన్ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టించడం తల్లిదండ్రుల బాధ్యతగా మారిందని తెలిపారు. విద్యార్థులపై అధిక ఒత్తిడి లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాసంస్థలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా కేబీ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలము పెన్షన్ మంజూరి చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక జిల్లా కన్వీనర్ బట్టు రాజేందర్**



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకి ప్రభుత్వం ఇంటి స్థలము పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్ డిమాండ్ చేశారు. నిన్న ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఆనాటి ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ అమర వీరుల త్యాగాలపైనే నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేలాయిస్తున్నామనే విషయం మర్చి పోకుండ ఉద్యమకారుల కొరకు ప్రకటించిన ప్రకటనను కాల యాపన చేయకుండా ఉద్యమ సంఘాలతో ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించుటకు చట్టబద్ధత కమిటీని వేసి ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో కొరివి దనలక్ష్మి కొమ్ము లక్ష్మి నిమ్మతోట శ్రీజ బంక సత్యవతి మోర గోపి నవ్య అనూష తెలంగాణ ఉద్యమ కార్యాచరణ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీలో పలు కార్యక్రమాలు

**ఆలేరు, మార్చి 7: ప్రభాత సూర్య:** ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీలో శనివారం పలు అభివృద్ధి, పరిపాలనా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణను సక్రమంగా చేపట్టేందుకు ప్రత్యేకంగా రికార్డు గదిని ఏర్పాటు చేసి, దాని బాధ్యతలను జూనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారికి అప్పగించారు.అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 24 మంది మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి సేవలను ప్రశంసిస్తూ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. మహిళా ఉద్యోగులు మున్సిపాలిటీలో అందిస్తున్న సేవలు అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు.పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాలుగు వార్డుల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. దోమల వల్ల వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరచి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అలాగే పనికిరాకుండా ఖండం అయిన ఒక ట్రైసైకిల్ మరియు మూడు ఆటోలను గుర్తించి, వాటిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి బీజన బాలమణి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు, మేనేజర్ బి. జగన్మోహన్తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.



## టంగుటూరు గ్రామంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.....

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి అధ్యక్షతన స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలోకి ఎదగాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహయ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించటం వారికి ప్రత్యేక అనుభవం లభిస్తుందని అన్నారు. వారి జీవితంలో మొదటి తీపి జ్ఞాపకం గా నిలుస్తుందని తెలిపారు. ఈ స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యేగా చరణ్, కలెక్టర్ గా ప్రశాంత్, డిఈఓ గా ఈశ్వర్, హెడ్మాస్టర్ గా శ్వేత, సర్పంచిగా గ్రీస్మిత, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠాలు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కటి పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, ఖాజా అలీ,రవికుమార్, శ్రీనివాస్, జయశ్రీ ,లింగయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు గ్రామంలో నూతన విద్యుత్ లైన్ పనులు ప్రారంభం..



**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య... :** ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో కొల్లూర్ సబ్ స్టేషన్ నుండి టంగుటూరు గ్రామానికి నూతన విద్యుత్ లైన్ పనులని గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ జూకంటి అనిల్ మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజ్, ఓవర్ లోడు సమస్య వలన గ్రామ ప్రజలు మరియు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయమై పరిష్కారం కొరకు ఆలేరు ఎమ్మెల్యేని, విద్యుత్ శాఖ అధికారులని సంప్రదించగా తక్షణమే స్పంధించి సుమారుగా 26 లక్షల రూపాయలతో నూతన ఫీడర్ మంజూరు చేశారని చెప్పారు. రాబోయే నెలరోజుల వ్యవధిలో ఈ పనులు పూర్తి అనంతరం రైతుల ఓవర్ లోడు సమస్య తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, విద్యుత్ శాఖ లైన్ మెన్, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, వివిధ పార్టీల నాయకులు ఎలగందుల వెంకటేశ్వర్లు, కల్లెపు రమేష్, నీలం రామన్న, ౼ాణ. జాఫర్, బండి శ్రీనివాస్, జన్నే బిక్షపతి, పూజారి కుమార్, వడ్డేపల్లి కిషన్, దాసి శంకర్, ఎలగందుల రాములు, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీహరి, కూరాకుల మల్లికార్జున్, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం- డాక్టర్ కేశవులు ముదిరాజ్

**నల్గొండ ప్రభాత సూర్య:** సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. శనివారం నల్లగొండ మర్రిగూడ ఎం.వి.ఆర్ గెలాక్సీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల వ్యవహర్త డాక్టర్ జి.వి రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపి పాఠశాల మహిళా టీచర్లను, సిబ్బందిని శాలువా మెమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలేనిదే మనుగడ లేదని మానవ జీవితంలో మహిళ ఎన్నో పాత్రల్లో తన అవునత్యాన్ని, గొప్పతనాన్ని , త్యాగనిరతిని చాటుతుందన్నారు. సమాజంలో మహిళలను గౌరవించడం ప్రతి వ్యక్తి గురుతరా బాధ్యతని, విద్యార్థులకు మహిళల గొప్పతనాన్ని చిన్నతనం నుండే వివరించి సమాజంలో వారిని గౌరవించే విధంగా చూడాలని కేశవులు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమారాణి, గంగాభవాని, రాగిణి, శృతి, వినీత, లావణ్య, ప్రసన్న కుమారి, లక్ష్మి, ఉమారాణి,అనిత, యాదమ్మ, రాములమ్మ మరియు మర్రి గణేష్, రాజు తదితరులు కేశవులు శాలువాలు, మెమెంటులతో ఘనంగా సత్కరించారు.




# అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో 'గ్రావిటీ' ఔషధాలు

## ప్రపంచస్థాయి నమ్మకాన్ని చూరగొంటున్న గ్రావిటీ ఫార్మా

## ఏడాదికి 1000 కోట్ల టాబ్లెట్లు తయారీ, నిపుణుల బృందంతో ముందంజ





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో హైదరాబాద్ లో నాణ్యమైన ఔషధాలను తయారు చేస్తున్న గ్రావిటీ ఫార్మా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించుకుంటోంది. 2014లో హైదరాబాద్ పాషి మైలారంలో తయారై అమెరికాలో వ్యాపారం ప్రారంభమైన ఈ సంస్థ ప్రపంచ ఫార్మా రంగంలో ప్రముఖ స్థానాన్ని దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది. అమెరికాలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో టాప్ సంస్థల సరసన నిలుస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఖమ్మం నగరంలో మమత మెడికల్ కాలేజ్ నందు శుక్రవారం మార్చి 6 నుండి 8 వరకు 'తెలంగాణ న్యూరోసైన్సెస్ సొసైటీ 10వ వార్షిక సదస్సు' జరుగుతుంది. అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలకు అనుగుణంగా ఇండియాలో తయారయ్యే ఈ గ్రావిటీ ఔషధాలు అమెరికాలోని ప్రముఖ ఫార్మసీ చైన్‌లైన వాల్‌గ్రీన్స్, వాల్‌మార్ట్, సీవీఎస్ వంటి స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎఫ్‌డిఏ ఆడిట్‌లో సంస్థ ఎలాంటి లోపాలు లేకుండా ఉత్తీర్ణత సాధించడం ద్వారా తన నాణ్యతా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. ఇండియాలో 2025 జనవరిలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ ఇప్పటికే లక్షకు పైగా డాక్టర్ల విశ్వాసాన్ని పొందింది. గ్రావిటీ ఫార్మా తొలి వార్షికోత్సవ వేడుకలు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. సుమారు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆధునిక తయారీ కేంద్రంలో సంవత్సరానికి సుమారు 1000 కోట్ల టాబ్లెట్లు తయారవుతున్నాయి. సంస్థలో 300 మంది పీహెచ్‌డీ నిపుణులు, 500 మంది ఎం.ఫార్మసీ ప్రొఫెషనల్స్‌తో కూడిన ప్రత్యేక బృందం పనిచేస్తోంది. ఆధునిక పరిశోధన, నాణ్యతా ప్రమాణాలతో సంస్థ ఔషధ రంగంలో ముందంజలో నిలుస్తోంది.కార్డియాక్ హెల్త్, డయాబెటిస్ నియంత్రణ, సెంట్రల్ నర్వస్ సిస్టమ్ ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం వంటి విభాగాల్లో గ్రావిటీ పలు ఔషధాలను అందిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో నిపుణుల బృందం పనిచేస్తూ సంస్థను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధీరజ్ గోరుకంటి నాయకత్వంలో సీఓఓ తిలక్, ఇండియా బిజినెస్ జీఎంలు నరేష్, వినోద్, కృష్ణ కిశోర్, న్యూరో విభాగం జీఎం నరేందర్ సహకారంతో సంస్థ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం న్యూరో సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కె. జగదీష్ బాబు, అధ్యక్షులు డాక్టర్ పి. అసాధారన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.







# సంఘమిత్ర సేవా సమితి ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణ కేంద్రంలోని పోచమ్మ గుడి ఆవరణలో శనివారం రోజున సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు బొట్ల సంపత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బోట్ల చాణక్య వారి వైద్య బృందం డాక్టర్ బి. స్వాతి, డాక్టర్ యాస హరీష్ రెడ్డి, డాక్టర్ రాకేష్ గౌడ్, డాక్టర్ నరేష్, డాక్టర్ రీనా, డాక్టర్ వసుంధర, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ స్నేహ శ్రీరెడ్డి, ద్రువిత తో గుండె సంబంధిత పరీక్షలు, ఈసీజీ తో పాటు బిపి, షుగర్, జనరల్ సర్జన్, కంటి పరీక్షలు, హిమోగ్లోమిన్, గైనకలజిస్ట్ , చిన్నపిల్లలకు టెస్టులు నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో సన్మానించిన ఫౌండేషన్ సభ్యులు. ఈ



సందర్భంగా బొట్ల సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ మెగా క్యాంపును ఏర్పాటు చేశామని అన్నారు. పూర్తిగా ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. దీనివలన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభించనుందని అన్నారు. విద్య, వైద్యం,ఉపాధి, అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సంఘమిత్ర సేవా సమితి చేసే కార్యక్రమాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ పాకాల మౌనిక హరీష్, జెట్ట నిరజ సిద్దులు, పాసికంటి సంపత్, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాల శ్రీనివాస్, సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంతుల శంకర్ , పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేమాన్ నరేందర్, కటకం నవీన్, విజయ్, నమిల జలంధర్, అభిరామ్ మక్సుద్, మంత్రి భాస్కర్, కటకం నందం, తోట మల్లయ్య, కుడికాల మురళి, ఆనంద్, కటకం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బీజన భాస్కర్, దూడల రాజశేఖర్ గౌడ్, ముదికొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన ఓబిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం...

**ఆలేరు మార్చి 7 ప్రభాత సూర్య... :** ఆలేరు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం తన నివాసంలో వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, మరియు కౌన్సిలర్స్ వానరాశి మరియమ్మ మార్క్, జెట్ట నిరజ సిద్ధులు, పస్తం ఆంజనేయులు, లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపత్ తదితరులు పాల్గొన్నారు.



GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# అందుకే మాడలింగ్ వదిలేశా

మాడల్‌గా కెరీర్ మొదలుపెట్టి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అస్సాం బ్యూటీ కాయాదు లోహర్. 'డ్రాగన్' సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ సృష్టించిన కాయాదు.. 'అల్లూరి' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. వరుస సినిమాలతో బిజీగా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా విశ్వక్‌సేన్ హీరోగా తెరకెక్కిన 'ఫంకీ'తో మరో హిట్ కొట్టింది. ఈ సందర్భంగా అస్సాం ఆసమ్ బ్యూటీ కాయాదు పంచుకున్న కబుర్లు ఇవి.. మాది అస్సాం. నేను అక్కడే పుట్టాను. మహారాష్ట్రలో పెరిగాను. ఎందుకో తెలియదు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి. ఆ క్రమంలో కొన్నాళ్లు మాడలింగ్ చేశాను. సినిమాల మీదే ఫోకస్ చేయాలని మాడలింగ్ వదిలిపెట్టాను.'కష్టపడాలి, చిత్తశుద్ధితో ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి' నాకు తెలిసిన ఫార్ములా ఇదే! ఇండస్ట్రీలో పరిచయాలు లేకపోవడంతో ప్రతి ఆడిషన్‌లో నన్ను నేను నిరూపించుకోవాల్సి వచ్చేది. ఎంత కష్టపడ్డా ఫలితం రాకపోవడంతో డిప్రెషన్‌లోకి వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఫంకీ షూట్ మొత్తం ఫన్నీగా జరిగింది. డైరెక్టర్ అనుదీప్ చలాకీ మనిషి. నవ్వుతూనే యాక్షన్ చెప్పేస్తాడు. షాట్ ఒకే అవ్వగానే మళ్లీ నవ్విస్తాడు. విశ్వక్‌సేన్ కూడా మంచి వ్యక్తి. మొత్తంగా 'ఫంకీ' షూటింగ్ చాలా ఎంజాయ్ చేశా. తెలుగులో ఇది నా రెండో సినిమానే అయినా, భాష పరంగా పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటా. నాకు సంబంధించిన ఫొటోలు పోస్ట్ చేస్తుంటా. వాటివల్ల కొన్నిసార్లు ట్రోల్స్ కూడా ఎదుర్కొన్నాను. సోషల్ మీడియాలో పుట్టుకొచ్చే పుకార్లు, ట్రోల్స్ చూసినప్పుడు ఒక్కోసారి చిరాగ్గా అనిపిస్తుంది. కానీ, ఆ కామెంట్లకు నేను బాధపడటం ఏమిటని ఇగ్నోర్ చేస్తా. గతంలో కొన్ని సినిమాలు చేసినా డ్రాగన్ సినిమాతోనే మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా విజయం సాధించడంతో ప్రస్తుతం పది సినిమాలకు సైన్ చేశా. నాని నటిస్తున్న ప్యారడైజ్, సింబు హీరోగా వస్తున్న ఎస్‌టీఆర్-49 ఈ లిస్టులో ఉన్నాయి. వచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నది నా ఆలోచన. అందుకే ప్రతి కథలో నన్ను నేను ఊహించుకొని చేస్తున్నా. పారడైజ్‌లో కొత్తగా కనిపిస్తా. తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నా.








## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి సెకండ్ సింగిల్ కు యూట్యూబ్ లో విశేష స్పందన

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి రెండో పాట విడుదలైంది. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో విడుదలైన ఈ పాట యూట్యూబ్‌లో విశేష స్పందనతో దూసుకెళ్తోంది. ముఖ్యంగా పవన్ అభిమానులను ఈ పాట ఉర్రూతలూగిస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరచిన ఈ పాటకు చంద్రబోస్ పవర్‌ఫుల్ సాహిత్యం అందించారు. 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే హుక్ లైన్‌తో మొదలయ్యే ఈ పాట, పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండటంతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో అభిమానుల మధ్య ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ, పవన్ గత రెండు దశాబ్దాలుగా మెడ పట్టుకోవడం ఒక మేనరిజంగా చేస్తున్నారన్నారు. దానికి మాట రూపం ఇస్తే బాగుంటుందని 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ రాశానని చెప్పారు. దాన్నే హుక్ లైన్‌గా తీసుకుని చంద్రబోస్ కేవలం 8 గంటల్లో అద్భుతమైన పాట రాశారని తెలిపారు. ఇది పవన్‌పై అవగాహనతో రాసిన పాట అని, దేవిశ్రీ పాటాభిషేకం చేస్తే, చంద్రబోస్ సిరాభిషేకం చేశారని ప్రశంసించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. చిత్రాన్ని ఈ ఏడాది మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## తమిళంలో బంపరాఫర్

తెలుగమ్మాయి శ్రీలీల అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకుంది. ఇప్పటికే తెలుగులో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న ఈ అందాలభామ.. 'పరాశక్తి' సినిమాతో తమిళచిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఫలితం ఎలాగున్నా.. శ్రీలీలకు తమిళనాట అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించనున్న చిత్రంలో శ్రీలీల కథానాయికగా ఎంపికైందనేది లేటెస్ట్ న్యూస్. ప్రస్తుతం తమిళ మీడియాలో ఈ వార్త బలంగానే వినిపిస్తున్నది. ఇక సినిమా విషయానికొస్తే.. 'ఏకె64' వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై టాలీవుడ్ అగ్ర నిర్మాత అనిల్ సుంకర నిర్మించనున్నారు. అనిరుధ్ సంగీత దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ ఈ నెలలోనే మొదలు కానున్నది. ఈ ఏడాది చివర్లో కానీ, సంక్రాంతి కానుకగా గానీ సినిమాను విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు.





## యువతకు మృణాల్ ఠాకూర్ లవ్ సలహా

### ప్రేమ విషయంలో యువత ఓపికగా ఉండాలన్న మృణాల్ ఠాకూర్

'సీతారామం', 'హాయ్ నాన్న' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, ప్రేమ విషయంలో నేటి యువతకు ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చారు. ప్రేమను కాపాడుకోవాలంటే ఓపిక చాలా అవసరమని, దానిపై సులభంగా నమ్మకం కోల్పోవద్దని ఆమె సూచించారు. ప్రస్తుతం తన కొత్త చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రేమలో ఓపిక తగ్గిపోతోంది. అందుకే చాలామంది ఒకరినొకరు తేలిగ్గా వదులుకుంటున్నారు. మా సినిమాలో పాత్రల మాదిరిగా పాతకాలపు మనస్తత్వం ఉంటే బాగుంటుంది. చిన్న గొడవ వస్తే చాలు, వెంటనే ఒకరినొకరు బ్లాక్ చేసేస్తున్నారు. మా దారులు వేరు, మేం ఒకరికొకరం సెట్ కాము అని తేలిగ్గా చెప్పేసి సంబంధాలను వదులుకుంటున్నారు" అని అన్నారు. "ప్రతి యువతీ యువకుడు ప్రేమను నమ్మాలని కోరుకుంటున్నాను. దయచేసి ప్రేమపై నమ్మకం వదులుకోవద్దు. అది చాలా అందమైన, అద్భుతమైన అనుభూతి. సరైన వ్యక్తి మీ జీవితంలోకి వస్తే, జీవితం సులభంగా మారుతుంది. అందుకే సరైన వ్యక్తి కోసం ఓపికగా ఎదురుచూడండి. అంతేకానీ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని యువతకు ఆమె సలహా ఇచ్చారు. ఇక 'దో దీవానే షెహర్ మే' చిత్రంలో మృణాల్‌తో పాటు సిద్ధాంత్ చతుర్వేది, సందీపా ధర్, ఆయేషా రజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజయ్ లీలా భన్సాలీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది.



## 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్



వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013.T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.